
సూక్తులు

# 369 మంచిముత్యాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఆర్కైవ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఆర్కైవ్ వారి వెబ్ సైట్: https://archive.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఆర్కైవ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

## https://archive.org/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# 369 మంచి ముత్యాలు

1. సమయాన్ని సరిగా వినియోగించుకునే వాడికి మిగతా మంచి అలవాట్లు కూడా వాటంతటవే వస్తాయి.
2. ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థితిని చేరుకొంటే అతడంతటి తీవ్రతర కఠిన పరీక్షలను అధిగమించి వుంటాడు.
3. మానసికంగా శక్తివంతమైన వాళ్ళు ఎలాంటి కష్టాన్నయినా మరుసటి రోజుకల్లా మర్చిపోగలుగుతారు.
4. జీవితం ఓ యుద్ధభూమి. పోరాడితే గెలిచేందుకూ అవకాశం ఉంటుంది. ఊరక నిలుచుంటే మాత్రం ఓటమి తప్పదు.
5. పనిలో ప్రతిసారీ సంతోషం లభించక పోవచ్చు. కానీ పని అన్నది లేకపోతే అసలు సంతోషమనేదే ఉండదు.
6. జీవితంలో సరైనవాటిని ఎంచుకోవడం వలన - సంతృప్తి, విజయం సాధ్యం అవుతాయి.
7. మనిషి సాధించిన విజయాలు సమాజానికి ఉపయోగపడితేనే అవి నిజమైన విజయాలు.
8. మీరు ఉన్నతంగా ఎదగటానికి మీకు ప్రపంచం కావాలి. మీరు ఎదిగిన తరువాత ప్రపంచానికి మీరు కావాలి.
9. హృదయం పవిత్రమైనపుడు దారి విశాలంగా కనిపిస్తుంది. గమ్యం స్పష్టమవుతుంది.
10. విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవారు విజయం సాధించి తీరుతారు. అన్నివేళలా విజయమే అంతిమ లక్ష్యం కాదు. అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.
11. నిరాడంబరమైన తేనెటీగ అన్నిరకాల పువ్వులనుంచి తేనెను తీసుకున్నట్లే, తెలివి కలవాడు అన్ని పవిత్ర గ్రంథాల నుంచీ సారాన్ని గ్రహిస్తాడు.
12. మీరు ప్రతిరోజూ తృప్తిగా నిద్రించాలనుకుంటే, ప్రతి ఉదయమూ ఒక చక్కటి సంకల్పంతో నిద్ర లేవడం అలవాటు చేసుకోండి.
13. తన జ్ఞాపకాలతోనే జీవించేవాడు వృద్ధుడు అవుతాడు. భవిష్యత్తు గురించి ప్రణాళికలతో జీవించేవాడు నిత్య యౌవనంలో వుంటాడు.
14. ఆశించి జీవించే వ్యక్తిలో నటన ఉంటుంది. ఆశించకుండా జీవించే వ్యక్తిలో ఆత్మీయత వుంటుంది.
15. అసమర్థులకు అవరోధాలుగా అనిపించేవి సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి.
16. నువ్వెంత కష్టపడి పనిచేస్తున్నావో చెప్పొద్దు. ఎంతపని పూర్తయిందో చెప్పు.
17. ఏం చేయాలి, ఎలా చేయాలి అని అర్థమయ్యే వరకూ చేస్తూనే ఉండాలి.
18. ఔన్నత్యమంటే కోరికలను చంపుకోవడం కాదు. వాటిని అదుపులో ఉంచుకోవడం.
19. అందంలేని లోటును మంచి స్వభావం పూరిస్తుంది, కానీ మంచి స్వభావం లేని లోటును అందం పూరించలేదు.
20. మంచి పనికి మించిన పూజలేదు. మానవత్వానికి మించిన మతం లేదు.

21. ధనం ఉన్నవారందరికీ దానగుణం ఉండదు. దానగుణం ఉన్నవారికి తగినంత ధనం ఉండకపోవచ్చు.

22. మనం ఇష్టంగా చేసే పనికి సమయం లేకపోవడం అంటూ ఉండదు.

23. ప్రతి వ్యక్తీ తన విద్యుక్తధర్మాన్ని తాను త్రికరణ శుద్ధిగా నెరవేరుస్తుండాలి. సుఖ దుఃఖాలు రెండింటిలోనూ సమాన బుద్ధిని కలిగి ఉండాలి. అదే ఉత్తమ యోగం. దీనిని సాధించినవాడు ఉత్తమయోగి.

24. తప్పు చేసారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూ పోతే ప్రేమించడానికి ఎవరూ మిగలరు.

25. ఎక్కడ నిస్వార్థత ఎంత ఎక్కువగా ఉంటుందో అక్కడ విజయం అంత ఎక్కువగా ఉంటుంది.

26. ఆత్మగౌరవం, ఆత్మనిగ్రహం, ఆత్మజ్ఞానం అనే మూడు అంశాలే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి.

27. సముద్రపు కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు. పడినా లేస్తున్నందుకు.

28. 'ఓటమి ఎరుగని వ్యక్తి కన్నా. . . విలువలతో జీవించే వ్యక్తి మిన్న'.

29. ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నిన్ను గురించి మంచిగా మాట్లాడు కున్నట్టే.

30. వెన్న కరిగితే వేడికి నిదర్శనం - మనసు కరిగితే మానవతకు నిదర్శనం.

31. మనిషి ఎప్పుడూ తనకున్న సంపదతో తృప్తి పడాలి; కానీ తనకున్న విజ్ఞానంతో తృప్తి పడకూడదు.

32. నిరాడంబరత స్నేహితుల్ని పెంచుతుంది. గర్వం శత్రువుల్ని పెంచుతుంది.

33. ఒకరి సాయమందుకున్నప్పటి సంతోషంకన్నా, వేరొకరికి సహాయం అందించడంలోని ఆనందమే మిన్న.

34. ప్రపంచంలోని మేధావులందరికన్నా, ఒక మంచి సహృదయంగల వ్యక్తి ఎంతో గొప్పవాడు.

35. ఇతరులకు మేలు చేయడం ఒక కర్తవ్యంకాదు. అది ఒక సంతోషం. ఎందుకంటే అది నీ ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పెంపొందిస్తుంది.

36. ఒకరిని ఎంతకాలమైతే మనం అనుకరిస్తూ వుంటామో, అంతకాలం మనం ముందుకు వెళ్లలేము.

37. మన మంచిని ఇతరులు చెప్పకోవడం ఘనత. మనమే చెప్పకోవడం పొగడ్త.

38. సృష్టిలో తీయనిది స్నేహమే. హితం కోరేవాడే అసలైన స్నేహితుడు.

39. ఒక స్థితి నుండి ఉన్నతంగా ఎదిగేందుకు ప్రయత్నించడమే యోగం.

40. వివేకి అయిన మానవుడు ప్రతీ క్షణాన్ని సద్వినియోగపరచుకోవాలి.

41. ఎప్పడూ ఒప్పకోకు ఓటమిని, ఎప్పడూ వదులుకోకు ఓర్పుని.

42. పండితుడంటే విషయం తెలిసినవాడు. జ్ఞాని అంటే తెలుసుకున్న విషయాన్ని ఆచరణలో పెట్టేవాడు.

43. అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించడం ఎంత నిజమో పోరాడి ఓడినవారు తిరిగి గెలవటం అంతే నిజం.

44. అవినీతి మార్గంలో జీవించే ధనికుడికన్నా, నిజాయితీగా బ్రతికే నిరుపేద మేలు.
45. బాధ్యతగా జీవించడం ముఖ్యం, బాధ్యతతో అందరూ జీవించేలా ప్రయత్నించాలి.
46. నీ గురించి నీవు ఎక్కువగా చెప్పకోవద్దు, ఇతరులు చెప్పకునే విధంగా ప్రవర్తించు.
47. తెలియక తప్పలు చేసేవాడు అమాయకుడు, తెలిసి తప్పలు చేసేవాడు మూర్ఖుడు. అమాయకుణ్ణి మార్చవచ్చు కాని మూర్ఖుణ్ణి మార్చలేం.
48. గొప్ప వ్యక్తి శీలానికి, సత్ప్రవర్తనకు, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తాడు.
49. విమర్శించే వ్యక్తి దిగజారతాడు, విశ్లేషించే వ్యక్తి ఎదుగుతాడు.
50. ఆనందంగా, ఆటలాగా, పాటలాగా పని చేయడమే కర్మ యోగం.
51. కోరికలతో జీవించే వ్యక్తికి సేవాభావం ఉండదు. సేవాభావంతో జీవించే వ్యక్తికి కోరికలు ఉండవు.
52. నిరంతరం తపన, ఆరాటం వుండాలి అదే తపస్సు. తపస్సు ద్వారా మనిషి సాధించలేనిది ఉండదు.
53. సమదృష్టితో సమాజాన్ని చూడాలి. సత్యవంతంగా జీవితాన్ని కొనసాగించాలి.
54. సాధారణ వ్యక్తులుగా కన్పించినంత మాత్రాన గొప్పవారు సాధారణ వ్యక్తులుకారు.
55. స్నేహితులను, ఎన్నుకోవడానికి ముందు బాగా ఆలోచించు. ఎన్నుకున్న తరువాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేలా చూసుకో.
56. పట్టుదల, సహనం, పవిత్రత అనేవి జీవిత ప్రధాన సూత్రాలు.
57. ధనాన్ని ఎవరైనా కూడ బెట్టగలరు. కానీ ధర్మాన్ని కూడబెట్టిన వారే ధన్యాత్ములు.
58. చెట్టు తన పండు తాను తినదు. నది తన నీరు తాను త్రాగదు. అట్లే సత్పురుషులు చేయు పనులు పరుల కోసమే చేస్తారు.
59. ప్రతిఫలం ఆశించకుండా చేసే మేలు మహా సముద్రం కంటే చాలా గొప్పది.
60. విజయవంతమైన ప్రతివ్యక్తి వెనుక తోడుగా, ఎక్కడో అక్కడ అద్భుతమైన చిత్తశుద్ధి, నిజాయితీ ఉండి తీరాలి.
61. విజయానికి ఒకే ఒక్క మార్గం. మరొక్కసారి ప్రయత్నించడమే.
62. జీవితంపట్ల అవగాహన ఉన్న వ్యక్తి జీవితాన్ని సద్వినియోగపరచుకుంటాడు.
63. కొత్త స్నేహాలు చేయని మనిషి కొంత కాలానికి ఒంటరివాడై పోతాడు.
64. వివిధ విషయాలను ఎదుటివారి దృష్టికోణం నుండి పరిశీలించే సామర్థ్యం కలిగి ఉండటం ఏకైక విజయ రహస్యం.
65. సజ్జనుల సాంగత్యం మనస్సును నిర్మలంగా ఉంచుతుంది.
66. దానము చేయని ధనము, సంస్కారములేని చదువు వ్యర్థము.
67. కుటుంబంపట్ల, సమాజంపట్ల, ప్రపంచంపట్ల బాధ్యతాయుతంగా జీవించాలి.
68. తన ఆదాయాన్ని మించిన వ్యయంవుంటే ఎవడూ ధనికుడు కాడు. తన వ్యయాన్ని మించి ఆదాయం వున్నప్పడు ఎవడూ పేదవాడు కాడు.
69. నువ్వు ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే విజయం పది అడుగులు నీ వైపుకు వేస్తుంది.
70. క్రమశిక్షణ లేని వ్యక్తి జీవితంలో ఏ పనినీ సాధించలేడు. పైకి రాలేడు.
71. సత్యమే పలికే వాళ్లకి లభ్యం కానిది ఉండదు.

72. పర్వతం ఎత్తు చూసి జంకితే. . . శాశ్వతంగా కిందనే; సాహసించి ఒక్కో అడుగూ పైకి నడిస్తే. . . శిఖరాగ్రం మీదనే.
73. పదిమందిలో వెలుగుతున్న దీపాన్ని ఆర్పడానికి ప్రయత్నించకు, ప్రయత్నించావా ఆ నిమిషంలో నీవు కూడా చీకట్లో ఉంటావని గుర్తుంచుకో.
74. శారీరకంగా వచ్చే అందం ఈ రోజున వుంటే రేపు పోవచ్చు. వ్యక్తిత్వం ద్వారా మన చుట్టూ ఏర్పరచుకున్న ఆకర్షణ జీవితాంతం ఉంటుంది.
75. అసాధ్యమనిపించే అతిగొప్ప వాగ్దానం కన్నా నిజమైన మంచి అతి చిన్నదైనా మేలు.
76. ఓటమి తరువాత నిలుపుకునే నిబ్బరమే మరల విజయంవైపు మరలిస్తుంది.
77. సంతోషంగా జీవించడానికి సులభమైన మార్గం నిజాయితీగా జీవించడమే.
78. బోధకుడుగా వుండాలని కోరే ప్రతి వ్యక్తికి తన అభిప్రాయాలనే నూరి పోయకుండా, మనస్సులకు ఉత్తేజాన్ని కలిగించేలాగ లక్ష్యం ఉండాలి.
79. వినేటప్పుడు మనస్సును చేసేటప్పుడు బుద్ధిని మేల్కొలుపు.
80. కాలాన్ని వృథా చేసేవాడు కాలంలో వృథా అవుతాడు.
81. శాంతంతో కోపాన్ని, వినయంతో గర్వాన్ని జయించాలి.
82. ఒక మాట మాట్లాడేటప్పుడు అవసరమైన దానికంటే ఎక్కువ మాట్లాడకూడదు.
83. ఎన్ని సమస్యలెదురైనా దృఢచిత్తంతో, ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలి.
84. కష్టమైనా సాధించగలననుకునేవాడే అసలైన విజేత.
85. శరీరం కుంటిదైనా గుడ్డిదైనా పెద్ద సమస్యకాదు, ఆలోచనలు కుంటివో గుడ్డివో అయితేనే సమస్య.
86. మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.
87. సాహసించి ఏ ప్రయత్నమూ చేయని కార్యశూన్యులు మాత్రమే ఎటువంటి పొరబాట్లు, తప్పిదాలు చేయరు.
88. మనం ఆనందం పొందడం కన్నా, ఇతరులకు ఆనందాన్ని పంచడంలోనే ఎక్కువ ఆనందం లభిస్తుంది.
89. అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢం చేసుకుంటూ పోవాలి.
90. విజయం సాధించలేమని ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చేవారు ఎన్నడూ ఏ పనీ చేయలేరు.
91. బలహీనుడు ఎప్పటికీ క్షమించలేడు. క్షమా గుణం బలవంతుల లక్షణం.
92. జీవితం ఒక అపూర్వ వరం. దాన్ని చరితార్థం చేసుకోవాలి.
93. సంపాదించడం అందరికీ తెలుసు. కానీ ఖర్చెలా చేయాలన్నది మాత్రం లక్షల్లో ఒక్కరికే తెలుసు.
94. సలహా అనేది మీ స్నేహితులను కేవలం సంతోష పెట్టేదిగా కాదు, సహాయ పడేదిగా వుండాలి.
95. పుస్తక పఠనం లెక్కలేనంత మంది అనుభవాలను, ఆలోచనలను తెలియజేస్తుంది.
96. మనం ఎంత ప్రశాంతంగా ఉంటే, మన పని అంత ఉత్తమంగా వుంటుంది.
97. సమాజసేవకు కావలసింది సంపద కాదు.... ఉదార హృదయం.

98. మహాత్ములు ఒక్క నిమిషమైనను వ్యర్థముగా గడపరు.

99. మహాత్ముల స్ఫూర్తిని పొందినవారు గొప్పగా ఆలోచిస్తారు. త్యాగాలు చేస్తారు. అద్భుతాలు సృష్టిస్తారు.

100. ఈ లోకంలో రెండు చాలా కష్టమైన పనులు వున్నాయి. ఒకటి పేరు పొందడం, ఇంకొటి దాన్ని నిలబెట్టుకోవడం.

101. దయ ఎన్నడూ వృధా కాదు. దానిని పొందేవాడి మీద అది ఏ ప్రభావమూ చూపక పోయినా కనీసం దాన్ని ఇచ్చే వాడికైనా అది మేలు చేస్తుంది.

102. సత్యం, అహింస, సేవానిరతి, క్రమశిక్షణ, క్షమాగుణం, ఇవే విజయానికి మూల సూత్రాలు.

103. జీవితంలో వైఫల్యాలు భాగమని గ్రహించేవారు వాటి నుండి గుణపాఠాలు నేర్చుకోవచ్చు.

104. ఎప్పడూ ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు. అలాగే ఇతరులకు సేవ చేయడం నేర్చుకో పెత్తనం చెలాయించడం కాదు.

105. మనిషిని మహనీయునిగా మార్చేది, మాటలు నెమ్మదిగాను, పనులు ఉత్సాహంగాను చేసిననాడే.

106. ఏళ్ళ తరబడి నీళ్ళలోనే ఉన్న రాయి మెత్తబడదు. ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా ధీరులు ఆత్మవిశ్వాసం కోల్పోరు.

107. తన దేశాన్ని చూసి గర్వించే మనిషంటే నా కిష్టం. తన దేశానికి గర్వకారణంగా నిలిచే మనిషంటే మరీ ఇష్టం.

108. ఎంతటి విషమ పరిస్థితులెదురైనా మంచితనం, మానవత్వాల్లో నమ్మకాన్ని పోగొట్టుకోకూడదు. కాసిని మురికి నీళ్ళు ఉన్నంత మాత్రానా సముద్రం మురికి కూపం అవుతుందా?

109. ప్రేమగా, ఇష్టంగా చేసేటప్పడు ఆ పనితనం చాలా గొప్పగా ఉంటుంది. మీకు దక్కాల్సిన ఫలం దక్కుతుంది. ఒక వేళ మీరే వద్దనుకున్నా ఆ ఫలం తనంతట తానే మీ పాదాలవద్దకు వచ్చి చేరుతుంది.

110. మన మనస్సు పవిత్రంగా ఉండి ఏ చిన్న పనిచేసినా అది విజయవంతం అవుతుంది.

111. ఇతరులు నీపై నమ్మకం పెంచుకోవాలంటే ముందు ఎదుటివారు నీపై నమ్మకం పెంచుకునేలా జీవించు.

112. మీ అనుమతి లేకుండా మిమ్మల్ని ఎవ్వరూ కించపరచలేరు.

113. కలలు కనేవాడు మరో ప్రపంచాన్ని సృష్టించగలడు.

114. చేయాల్సిన పనులలో మీకు ఇష్టం లేని పని రోజుకి ఒకటైనా చేయండి. బాధపడకుండా బాధ్యతలు నెరవేర్చడం అలవడుతుంది.

115. తనకు లేని వాటి కోసం విచారించక, తనకు వున్న వాటికి సంతోషించే వ్యక్తి తెలివైన వాడు.

116. ఆశను ఎన్నడూ విడనాడకు జీవితంలో నిన్ను నిలిపేది అది ఒక్కటే.

117. ఓర్పు చేదుగానే ఉంటుంది. కానీ దాని ఫలితం మాత్రం ఎంతో మధురంగా ఉంటుంది.

118. నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి పారిపోతుంది. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిని చూసి ఓటమి భయపడుతుంది.
119. సామాన్యుడు అవకాశం కోసం ఎదురు చూస్తూండిపోతాడు, ఉత్సాహవంతుడు అవకాశాన్ని కల్పించుకుంటాడు.
120. ధీరులంటే ప్రపంచాన్ని జయించిన వారు కాదు. తన మనస్సును జయించిన వారే నిజమైన ధీరులు.
121. ఈ ప్రపంచమంతా నీకు దూరంగా వెళ్లినపుడు నీకు దగ్గరగా వచ్చేవాడే నిజమైన స్నేహితుడు.
122. బలహీనులే అదృష్టాన్ని నమ్ముతారు. ధీరులెప్పుడూ కార్య కారణ సంబంధాన్నే విశ్వసిస్తారు.
123. వైఫల్యాన్ని పరాజయంగా కాక ఆలస్యంగా లభించనున్న విజయంగా భావించేవారే విజేతలవుతారు.
124. అతి కష్టమైన పని.....నిన్ను నువ్వు తెలుసుకోవడం. అతి తేలికైన పని ఇతరులకు సలహాలివ్వడం.
125. వివేకి ఎన్నడూ జరిగిన నష్టాన్ని తలచుకుని దిగులు పడడు, దాన్ని ఎలా భర్తీ చేయాలా అని మాత్రమే ఆలోచిస్తాడు.
126. ఒంటరిగా ఉండగలిగే శక్తి సంపాదించుకో. ఏకాంతంలోని ప్రయోజనాన్ని కోల్పోవద్దు.
127. స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి బానిస భావాలు కలిగిన వ్యక్తి కన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యిరెట్లు మేలు.
128. ఉత్తమమైన ఆలోచనలు నిరంతరం శక్తినిస్తాయి. అధమ స్థాయి ఆలోచనలు శక్తిని హరించి వేస్తాయి.
129. ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవడమే.
130. గతం నుంచి ఏమీ నేర్చుకోనివాడు భవిష్యత్తులో కష్టపడతాడు.
131. మనం ప్రారంభాన్ని సరిగా ఆరంభిస్తే ఫలితం దానంతట అదే సరిగా వస్తుంది.
132. ఎన్ని గ్రంథాలు చదివావు అనికాదు. ఎటువంటి గ్రంథాలు చదివావన్నది ముఖ్యం.
133. నిజాయితీ పరుడైన వ్యక్తి తన అంతరాత్మ అంగీకరించని పని చేయలేడు.
134. అందరూ చేస్తున్నపని నీవు చేస్తూ వుంటే నీకు ప్రత్యేకత ఏమీ ఉండదు. ఇతరులు చేయలేని పని నీవు చేయగలిగితేనే చరిత్ర సృష్టించగలవు.
135. వినయంతో ప్రారంభించి, సహనంతో కొనసాగిస్తేనే మహాకార్యాలు సాధ్యమవుతాయి.
136. బాధ్యతగల వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితుడికి సోమరులే ఆదర్శం.
137. వ్యక్తి మారితేనే వ్యవస్థ మారుతుంది. వ్యక్తులు మారకుండా వ్యవస్థను మార్చలేం.
138. నిరంతరం భయపడేవాడు తామసికుడు. నిరంతరం ఇతరులను భయ పెట్టేవాడు రాజసికుడు. ధైర్యంగా జీవించేవాడు సాత్వికుడు.
139. అసంతృప్తికి మూలకారణం ఇతరులతో పోల్చుకొనడమే.
140. కష్టమైన కార్యనిర్వహణ ద్వారానే నిజమైన ఆనందం దొరుకుతుంది.

141. మంచి వారితో స్నేహం ఉదయపు ఎండలా పెరుగుతుంది. చెడ్డ వారితో స్నేహం సాయంత్రపు ఎండలా తరిగి పోతుంది.
142. అవసరానికి ఉపయోగపడడం ఉత్తమమైన పని. ఆపదలో ఉన్న వ్యక్తికి అవసరమైన వ్యక్తికి తప్పనిసరిగా ఉపయోగపడాలి.
143. ఫలితాన్ని ఆశిస్తూ పరుగెత్తవద్దు. పనిచేస్తూ పోతే ఫలితం అదే పరిగెత్తుకు వస్తుంది.
144. ఎవరైతే ఎల్లప్పుడూ నిజాన్నే మాట్లాడతారో వారి చెంత భగవంతుడు ఉంటాడు.
145. ప్రతిభావంతుడు సముద్రపు గట్టులాంటి వాడు - అలల వంటి సమస్యలకు వెనుదిరిగిపోడు.
146. పొగడ్త పన్నీరులాంటిది దాన్ని వాసన చూడాలే తప్ప తాగకూడదు.
147. మన ప్రవర్తనే మన మిత్రుల్ని, శత్రువుల్ని సమకూరుస్తుంది.
148. సహనం గల మనిషి తను అనుకున్న వాటినల్లా సాధించుకోగలిగే అద్భుతమైన సంకల్ప శక్తి కలిగి ఉంటాడు.
149. పనితనం లేనివాడు పనిముట్లను నిందించకూడదు.
150. విజయం - ప్రయాణమే గానీ గమ్యం కాదు.
151. భగవంతుడు ఇచ్చిన దానితో హాయిగా, సంతోషంగా, తృప్తిగా జీవించడమే నిజమైన వైరాగ్యం.
152. మనకు రెండు రకాల విద్య అవసరం. ఒకటి జీవనోపాధి ఎలా కల్పించుకోవాలో నేర్పాలి, రెండోది ఎలా జీవించాలో నేర్పాలి.
153. పరిస్థితులెప్పుడూ అనుకూలంగా ఉండాలని ఆశించవద్దు. ఈ ప్రపంచం నీ వొక్కడి కొరకే ఏర్పడలేదు.
154. నీ పనుల్లో నిండుగా ప్రేమ, మంచితనం, స్వచ్ఛతా వుండడమే దివ్యమైన జీవితం.
155. ఉన్నత లక్ష్యాలనే కలిగి వుండు. అత్యున్నతమైన దానిని సాధించాలని గాఢంగా కోరుకో.
156. గతం అనేది శవంలాంటిది, తిరిగిరాదు, భవిష్యత్తు పుట్టని బిడ్డలాంటిది, మన చేతులలో లేదు. వర్తమానం మాత్రమే వాస్తవం, దానిని సమూలంగా వినియోగించడమే యోగం.
157. తన మీద తనకు విశ్వాసంఉన్నవ్యక్తి బలవంతుడు. సందేహాలతో సతమతమయ్యే వ్యక్తి బలహీనుడు.
158. ప్రపంచంలో అత్యంత కష్టమైన పనులు మూడే మూడు.....రహస్యాన్ని కాపాడడం, అవమానాన్ని మరచిపోవడం, సమయాన్ని, సద్వినియోగం చేయడం.
159. చిన్నపొరపాటే కదా అని నిర్లక్ష్యం తగదు, పెద్ద ఓడను ముంచేయడానికి చిన్న రంధ్రం చాలు.
160. మనకున్న దానిపై నిర్లక్ష్యం, లేని దానిపై వ్యామోహమే మనం పూర్తి సుఖ సంతోషాలు అనుభవించలేక పోవడానికి కారణం.
161. ఎవరూ చూడనప్పుడు నీవు ఎలా ప్రవర్తిస్తావో అదే నీ నిజమైన స్వభావం.
162. విజేత వెనుక ఉండేది అదృష్టమో, మంత్రదండమో కాదు... కఠిన శ్రమ, అంకిత భావం.

163. మంచి పుస్తకాలు దగ్గరుంటే మనకు మంచి మిత్రులు లేని లోపం కనిపించదు. గ్రంథపఠనాభిలాష గల వాడెక్కడున్నా సుఖంగా నివసించగలడు.
164. పుణ్యపురుషులు ఇతరుల కోసం జీవిస్తారు. జ్ఞాని ఇతరులకోసం తనను తానే అర్పించుకుంటాడు.
165. మనం ఎందుకు జన్మించామో తెలుసుకోకుండానే మనలో చాలామంది ఈ ప్రపంచం నుంచి వెళ్ళిపోతూ ఉంటారు.
166. ఒక దురభ్యాసానికి అయ్యే ఖర్చుతో ఒక బిడ్డను పెంచి పోషించవచ్చు.
167. ఆశావాదికి ఆపదలో కూడా అవకాశాన్ని వెదుక్కోగల శక్తి ఉంటుంది.
168. అవసరంలేని వస్తువులనుకొంటూ ఎదుటివారితో పోటీపడడం మంచిది కాదు.
169. అన్నదానం ఆకలిని తీర్చగలుగుతుంది. అక్షరదానం అజ్ఞానాన్ని తొలగించ గలుతుంది.
170. విద్యను దాచుకోవద్దు. పదిమందికీ పంచు. అది మరింత రాణిస్తుంది.
171. మనిషికి బాగా అవసరమయ్యేది కాలమే! అయితే మనిషి ఎక్కువగా దుర్వినియోగం చేసుకునేది కూడా కాలాన్నే!
172. వేలకొద్దీ నీతులు బోధించే బదులు ఒక్క మంచి పనిచేసి చూపించడం మేలు.
173. మంచిపని చెయ్యడానికి ఎటువంటి సమయమైనా మంచి సమయమే.
174. మనిషి మరణించటానికి సదాసిద్ధంగా ఉండగలిగిననాడే, స్వేచ్ఛగా జీవించ గలుగుతాడు.
175. ఈ ప్రపంచంలో సముద్రం కంటే, సారాయి ఎక్కువ మందిని ముంచేసింది.
176. జ్ఞానం అమాంతంగా పొంగిపొర్లదు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుంది.
177. జయించడానికే జన్మించారు. దృఢ సంకల్పం కలిగి పట్టు వీడక పని చేయండి.
178. ఒక అవకాశం చేజారిపోతే కన్నీళ్ళు పెట్టుకోకు... మరొక అవకాశం చేజారి పోకుండా జాగ్రత్తపడు.
179. మంచితనాన్ని కేవలం మాటలవరకే పరిమితం చేయకు. దానిని మనస్సు వరకు వ్యాపింపచేయడం మానకు.
180. ఒక మంచి స్నేహితుడ్ని ఎన్ని కష్టాలొచ్చినా నిలుపుకో. ఒక దుర్గుణం కలవాడ్ని ఎంతటి వాడైనా వదులుకో.
181. భవిష్యత్తులో ఏమి కానున్నదో అని భయపడకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించేవాడే నిజమైన ధీరుడు.
182. ఆకు చివర నీటి బిందువులా కాలం అంచుల్లో నీ జీవితాన్ని నృత్యం చేయించు.
183. ఆనందంగా పనిచేయడం గొప్ప ఆరోగ్యసూత్రం. ఓటమి పొందడం నేరం కాదు.
184. మనసులోని యోచన, మాటలోని సూచన, క్రియలోని ఆచరణ - ఈ మూడు ఒకటిగా ఉన్నవాడే మహాత్ముడు.
185. ఒక ఊరు బాగుపడాలంటే ఒక మంచి మనిషి పూనుకోవలసి వుంటుంది.
186. ఏదైనా పని చేయడానికి బద్ధకిస్తే ఆ పనిని పదిసార్లు తిరిగి చేయాల్సి వస్తుంది.
187. మంచిపని చేస్తే దాని ఫలితం ఎప్పటికైనా వచ్చి తీరుతుంది.
188. ఎవడు ఇంద్రియాలను లొంగదీసుకుంటాడో అతనే వివేకి.
189. కష్టం ఎరుగని వాడికి సుఖం విలువ తెలియదు.

190. జీవితంలో సంతృప్తి పడే వ్యక్తి ఎల్లప్పుడూ ఆనందంగానే ఉంటాడు. అసంతృప్తిగా జీవించే వ్యక్తి నిరంతరం దుఃఖంలో ఉంటాడు.
191. ఎవరైనా ఒక దానిని నిజంగా, మనసారా ఇష్టపడితే దానిని పొందకుండా ఆపే శక్తి ఈ విశ్వంలో ఎవరికీ లేదు.
192. అనంతమైన దుఃఖాన్ని చిన్న నవ్వు చెరిపి వేస్తుంది. భయంకరమైన మౌనాన్ని ఒక్కమాట ప్రభావితం వేస్తుంది.
193. శ్రమయే మనుషుల్ని అదృష్టవంతుల్ని చేస్తుంది.
194. ఆశలు, ఆశయాలు అందరికీ వుంటాయి. కాని నిత్యం శ్రమించేవారే వాటిని నేర్చుకోగలుగుతారు.
195. అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.
196. అందర్నీ సంతృప్తి పరచాలనుకుంటే ఒక్కర్ని కూడా సంతృప్తి పరచలేము.
197. నేటి తెలివైన నిర్ణయం, రేపటి బంగారు భవితకు పునాది.
198. ఆత్మవిశ్వాసం వున్న వ్యక్తి ఇతరులను తనవెంట నడిపింపజేసే నాయకుడు అవుతాడు.
199. వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. అలాగే, బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.
200. కష్టాలలో ఉన్నవారిని చూసి దుర్బలులు బాధపడతారు, ధీరులు సాయపడతారు.
201. మీకు ఇష్టమైన దాన్ని అందుకోవడానికి కృషి చేయకపోతే అందుబాటులో ఉన్న దాన్నే ఇష్టపడాల్సి వస్తుంది.
202. ఆవేశంగా ఉన్నప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, ఆనందంగా ఉన్నప్పుడు ఆలోచించకుండా మాట ఇవ్వడం చాలా ప్రమాదం.
203. నీ భయం నీ దగ్గరే ఉంచుకో, నీ ధైర్యాన్ని మాత్రం పదిమందికీ పంచు.
204. జీవితాన్ని ప్రేమించేవారు, సమయాన్ని వృధా చేయరు.
205. మనస్సుతో చేసే పనికన్నా ఇష్టపడి చేసే పనివల్ల ఎక్కువ ఆనందం కలుగుతుంది.
206. ఎలా నిరీక్షించాలో తెలియడం విజయసాధనకు గొప్ప రహస్యం.
207. ఆశావాది గులాబీని చూస్తే, నిరాశావాది దాని కింద ముల్లును చూస్తాడు.
208. మనిషి అత్యంత ఉన్నతమైన శిఖరాలకు ఎక్కవచ్చు. కాని అతను అక్కడే ఎక్కువ కాలం వుండలేడు.
209. మనం ఏమిటన్నది గుర్తించనంతకాలం మన జీవితం మారదు.
210. మంచి పని చేయడానికి డబ్బుకన్నా దృఢ సంకల్పం మరింత అవసరం.
211. స్వయంకృషితో పైకొచ్చిన వ్యక్తి ముందు అదృష్టం గురించి మాట్లాడకండి.
212. నేర్చుకుందామనే ధ్యాస వున్నవాడు ప్రతి సంఘటన నుండీ నేర్చుకుంటాడు.
213. జ్ఞానం పెరిగే కొద్దీ తన అజ్ఞానం ఎంతో తెలిసి వస్తూంటుంది.
214. గుణానికి మనకంటే ఎక్కువ వున్నవారితోనూ, ధనానికి మనకంటే తక్కువ వున్నవారితోనూ పోల్చుకోవాలి.
215. రాళ్లలాగా ఎక్కడంటే అక్కడ దొరక్కుండా అరుదుగా లభిస్తాయి కనుకే వజ్రాలకంత విలువ.....ప్రశంసలైనా అంతే!

216. వివేకులు సంతోషంగా జీవిస్తారు. సామాన్యులు సంతోషం కోసం పాకులాడుతారు.
217. నీతి, న్యాయం, ధర్మం, దానం, త్యాగం - ఈ అయిదు గుణాలు వున్నవారే నిజమైన ఆస్తిపరులు.
218. లోభ, మోహాలను వదులుకున్నప్పుడే మనిషి తన మనస్సును అదుపు చేయగలుగుతాడు.
219. ఈ రోజు నేను ఆనందంగా వుంటాను, ఏది ఏమైనా సరే, ఎండైనా, వానైనా, కలిమిలేములైనా, భోజనం దొరికినా దొరక్కపోయినా ఆనందంగానే ఉంటాను అని అనుకోవాలి.
220. ధనం మదాన్ని పెంచకూడదు. దయను పెంచాలి. ధనం కాదు ముఖ్యం. గుణం ప్రధానం.
221. నిన్నటి కంటే నేడు నీ వివేకం పెరగకపోతే నీ జీవితంలో ఓ రోజు వ్యర్థమై పోయిందని తెలుసుకో.
222. జీవితంలో ఒక అడుగు వెనక్కిపడితే రెండు అడుగులు ముందుకి ఎలా వెళ్ళాలో ఆలోచించాలి.
223. ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఇతరులకు బోధించలేడు. దీపం తాను వెలుగుతూ ఉంటే తప్ప మరో దీపాన్ని వెలిగించలేదు.
224. గమ్యం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తామో, ఆ గమ్యాన్ని చేరడానికి వెళ్ళే మార్గంపట్ల కూడా అంతే శ్రద్ధ వహించాలి.
225. ఉన్నతంగా ఆలోచించే వారికి ఎన్నడూ ఒంటరితనం ఉండదు. వారి ఆలోచనలే వారికి మిత్రులు.
226. కార్యసాధకులైనవారు శరీరసుఖాలకోసం పాకులాడరు. కష్టసుఖాలను లక్ష్యపెట్టరు.
227. చదువంటే మనకు కావలసినదంతా తెలుసుకోవటం. జ్ఞానం అంటే మనకు అవసరం లేనిది వదిలి పెట్టగలగటం.
228. విద్య జ్ఞానాన్నిస్తుంది. విలువలు సత్ప్రవర్తన నిర్మాణానికి పునాదులు వేస్తాయి. విశాల మానవప్రపంచం గురించి ఆలోచింపజేసి మరింత ముందుకు నడిపిస్తుంది ధైర్యం.
229. నైపుణ్యం అనేది ఎల్లప్పుడూ ఏకాగ్రత, ఆలోచన ద్వారానే అలవడుతుంది.
230. మంచిగా ఉండటం గొప్పకాదు. మంచిగా ఎలా ఉండాలో ఇతరులకు నేర్పడం గొప్పతనం.
231. జీవితంలో ఎన్నిసార్లు ఓడినా గెలవడానికి మరో అవకాశం ఉంటుంది.
232. ఒక వ్యక్తిని గొప్పవానిగా చేసేవి ధన, కనక, వస్తు, వాహనాలు కావు. అతని వ్యక్తిత్వం.
233. ఒక్కతప్పు కూడా చెయ్యని వ్యక్తిని మీరు చూపిస్తే ఒక్కపని కూడా చెయ్యని వ్యక్తిని నేను చూపిస్తా.
234. శ్రద్ధ, నిజాయితీ, విధేయత, సత్యాన్వేషణ, కష్టపడి పనిచేసే గుణం విజయానికి సోపానాలు.
235. మంచి ఎక్కడ వున్నా పరిగ్రహించు. చెడు ఎక్కడ ఉన్నా పరిత్యజించు.

236. ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఓ కొత్త స్నేహితుడు దొరికినంత సంబరమూ, దాన్ని మళ్ళీ చదివినప్పుడు చిరకాల మిత్రుణ్ణి కలిసినంత ఆనందమూ కలుగుతుంది.
237. మాటలలో పరిమితిని, చేతలలో అపరిమిత సామర్థ్యాన్ని చూపించగలగడమే ఉత్తమ వ్యక్తిత్వలక్షణం.
238. ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తి మాత్రమే సరైన ఆరోగ్యవంతుడు.
239. బుద్ధిమంతుడైన వాడు ముందు తనలోని అవగుణాలను గుర్తించి సరిదిద్దుకుంటాడు. ఆ తరువాత ఎదుటివారి సద్గుణాలను గుర్తించి స్వంతం చేసుకుంటాడు.
240. అభినందించడం తప్ప అసూయపడటం ఎరుగనివాడు ఎంతో అదృష్టవంతుడు.
241. అనవసరమైన విషయాలలో కలగజేసుకొనని వ్యక్తి, ప్రతి విషయంలోనూ తప్పనిసరిగా విజయం సాధిస్తాడు.
242. మేలు చేయక పోయినా ఫరవాలేదు. ఎవరికీ కీడు మాత్రం చేయకూడదు.
243. ఆశయాల కోసం జీవించాలి కానీ ఆశల కోసం కాదు.
244. నిజమైన స్నేహితున్ని సంపాదించుకోవడం అన్నిటికంటే కష్టతరం.
245. సంతోషంగా వుండే వ్యక్తి ఇతరుల్ని కూడా సంతోషపరుస్తాడు.
246. తనను చూసి ఇతరులు జాలిపడేటట్లు కాక అసూయపడేటట్లు జీవించడానికి ప్రతి వ్యక్తి పాటుపడాలి.
247. సంకల్పబలం వుంటే తలచిన పని సునాయాసంగా పూర్తవుతుంది.
248. దురలవాట్లు మొదట్లో సాలె గూళ్ళులాంటివి. తర్వాత అవి ఇనుప గొలుసులై మిమ్మల్ని బంధిస్తాయి.
249. ఇతరులు చేసిన ఏ పనివల్ల నీ మనస్సుకు బాధ కలుగుతుందో ఆ పనిని నీవు ఇతరులకు చేయవద్దు.
250. మాటలకు చేతలకు తేడా ఉన్నదంటే మనసులో ఏదో స్వార్థం ఉన్నట్లే.
251. సంతృప్తిగలవాడు మట్టిని ముట్టినా బంగారమవుతుంది.
252. ప్రయాణంలో మంచి తోడు గమ్యాన్ని దగ్గరచేస్తుంది.
253. విజయాన్ని ఇచ్చేది సామర్థ్యం, దాన్ని నిలపగలిగేది నడవడిక.
254. విడవకుండా ప్రయత్నం చేసేవారిని చూసి ఓటమి భయపడుతుంది.
255. మనిషి వ్యక్తిత్వం అతని హోదానిబట్టి కాక ప్రవర్తనను బట్టి తెలుస్తుంది.
256. నీ మీద నీకు నమ్మకం పెరుగుతున్నప్పుడు నీ సమర్థత కూడా పెరుగుతుంది.
257. ప్రేమ గొప్పదే కాని స్నేహం అంతకంటే గొప్పది. స్నేహం ఆనందాన్ని పెంచుతుంది; విచారాన్ని పంచుకుంటుంది.
258. ఉత్తముడు చేతల్లో చురుగ్గావుంటాడు. అధముడు మాటల్లో చురుగ్గా వుంటాడు.
259. మనీ గురించే గాక మానవత్వం గురించి ఆలోచించండి.
260. పుస్తకాలూ, స్నేహితులూ కొద్దిగా ఉన్నా మేలైనవిగా ఉండాలి.
261. ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు, నీవు మారడం ముఖ్యం.
262. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలి. వారి ఆలోచనలనుండి స్ఫూర్తి పొందుతూ వుండాలి, అప్పుడే వారి లక్షణాలు మనకు వస్తాయి.
263. జీవితంలో సర్వస్వం కోల్పోయినా ఒక్కటి మాత్రం మిగిలి ఉంటుంది. అదే భవిష్యత్తు.

264. మన కోసం మనం చేసేది మనతోనే అంతరించి పోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

265. నీటిబిందువు కాలుతున్న పెనంమీద పడితే రూపురేఖలు లేకుండా ఆవిరవుతుంది. తామరాకు మీద పడితే అంటీ అంటకుండా వుంటుంది. ముత్యపు చిప్పలో పడితే ముత్యమై మెరుస్తుంది. అలాగే, మనిషి నీచుడి నీడ చేరితే నశిస్తాడు. మధ్యముడి వెంట ఉంటే ఆ మాత్రపు ప్రతిష్ఠనే పొందుతాడు. ఉత్తముడిని ఆశ్రయిస్తే ఉజ్వలంగా వెలుగుతాడు.

266. గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు, గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.

267. విద్య వినయాన్ని పెంపొందించాలి. వినయం లేని విద్య వ్యర్థం. విద్య వినయంతో కూడినప్పడే అహంకారం నుండి తప్పించుకోగలుగుతారు. స్థితి పెరుగుతున్న కొద్దీ అణకువ, వినయం పెరగాలి. వినయం పెంచుకునే కొలది శాంతి లభిస్తుంది.

268. మనిషిని మహనీయునిగా మార్చేది. మాటలు నెమ్మదిగాను, పనులు ఉత్సాహంగాను చేసిననాడే.

269. ఏదైతే స్వార్థపూరితమో అది అవినీతి, ఏదైతే నిస్వార్థమో అది నీతి.

270. వికాసమే జీవనం, సంకోచమే మరణం. ప్రేమే జీవనం, ద్వేషమే మరణం.

271. పరుల మేలు కోసం చేసిన పని ఎంత చిన్నదైనా అది మనలోని అంతశ్శక్తిని మేలుకొల్పుతుంది. ఇతరులకు కాస్త ఉపకారాన్ని ఊహించటం సైతం హృదయంలో సింహబలాన్ని నెలకొల్పుతుంది.

272. ధనవంతుడు అంటే ఎలా సంపాదించాలో తెలిసినవాడు కాదట, ఎంత సక్రమంగా ఖర్చుపెట్టాలో తెలిసినవాడట.

273. మనం పక్షుల్లా గాలిలో ఎగరడం, చేపల్లా నీటిలో ఈదడం నేర్చుకున్నాము. కానీ భూమిపై మనుషుల్లా ఎలా జీవించాలో మనకు తెలియడం లేదు.

274. జీవితంలోని అందం, ఆనందం అతి పెద్ద విషయాలలో కాదు... అతి చిన్న విషయాలలో దాగి వుంది.

275. ప్రేమించడం నా సహజలక్షణం అని తెలుసుకుంటే ఈర్ష్య నీ దరికి చేరదు.

276. జీవితం వృథా చేసుకోవడానికి కాదు, చైతన్యవంతంగా ప్రయోజనాత్మకంగా జీవించడానికి.

277. మౌలిక రచయిత ఎవరినీ అనుకరించనివాడు కాడు. కాని ఎవరూ అనుకరించలేనట్టివాడు.

278. యజమానికీ నాయకుడికీ తేడా ఒకటే... 'మీరు చేయండి' అంటాడు యజమాని, 'మనం చేద్దాం' అంటాడు నాయకుడు.

279. మనుషులు రెండు రకాలు... పని చేసే వాళ్ళు, గొప్పలు చెప్పకునే వాళ్ళు. మొదటి వారితో ఉండటమే నయం, అక్కడ పోటీ తక్కువ.

280. కష్టాలను జయించడానికి నిస్పృహ కన్నా చిరునవ్వు బలమైన ఆయుధం.

281. దేవుడు మనకు నోరిచ్చింది నాలుగు మంచి మాటలు మాట్లాడమని, చేతులిచ్చింది నాలుగు మంచి పనులు చేయమని.

282. జీవితం కరిగిపోయే మంచు ఉన్నదాంట్లో నలుగురికీ పంచు.
283. చేసిన తప్పును సమర్థించుకోవడం కంటే, దాన్ని సరిదిద్దుకునేందుకు తక్కువ సమయం పడుతుంది.
284. మీరు అత్యంత ఆనందాన్నిచ్చే ఉద్యోగం లేదా ఉపాధిని ఎన్నుకోండి. జీవితంలో ఒక్క రోజు కూడా మీరు 'పని' చెయ్యాల్సిన అవసరం రాదు.
285. అంధుడికి అద్దం ఇవ్వడం ఎంత నిష్ప్రయోజనమో మూర్ఖుడికి మంచిని బోధించడమూ అంతే.
286. వినయశీలురవద్ద అహంభావం చూపవద్దు, అహంకారులతో వినయంగా ఉండవద్దు.
287. విజయం సాధించాలనే మీ సంకల్పమే అన్నింటికంటే ముఖ్యమని అనుక్షణం గుర్తు చేసుకోండి.
288. మనసుపెట్టి పనిచేస్తే, ఏ వృత్తిలో, ఏ పనిలోనైనా కలిగే తృప్తే మనిషికి ఆత్మవిశ్వాసం కలిగిస్తుంది. అప్పుడు ఆకలి, నిద్ర అసలు గుర్తుకు రావు.
289. కెరటాలు కాళ్ళ దగ్గరకు వచ్చాయని సముద్రాన్ని చులకనగా చూడటం ఎంత తెలివి హీనతో, సహనం వహిస్తున్నారు కదా అని ఉత్తములను తక్కువగా అంచనా వేయడమూ అంతే.
290. సలహాలు అందరూ పొందుతారు, కానీ వివేకవంతులే దానివల్ల లాభాన్ని పొందుతారు.
291. ప్రపంచంలో నువ్వొక సాధారణ మనిషివే కావచ్చు. కానీ కనీసం ఒక్కరికైనా నువ్వు ప్రపంచమంత గొప్పగా కనిపించేలా జీవించు.
292. మంచితనానికి అసలైన, నిదర్శనాలేవంటే ఇతరుల తప్పులను క్షమించడం, మరచిపోవడం.
293. మన జీవితాలను మనమే మార్చుకోవాలి గానీ, ఎవరో వస్తారని ఎదురు చూడకూడదు.
294. ఈ ప్రపంచంలో సమర్థుడు నిద్రపోడు. అసమర్థుడు సమాజంలోనికి రాడు.
295. మన మనస్సుని మరొకరు బాధ పెట్టలేనంత దృఢంగా తయారు చేసుకోవాలి.
296. ఆకలివేసినా సింహం గడ్డిమేయదు. కష్టాలెన్ని చుట్టు ముట్టినా ఉత్తముడు నీతి తప్పడు.
297. లక్ష్యాన్ని సాధించడంలో ఎవరైతే ధైర్యంగా ముందడుగు వేస్తారో వారే విశ్వ విజేతగా మిగిలి పోతారు.
298. తనను తాను సంస్కరించుకున్న వ్యక్తికే ఇతరులను సంస్కరించే అధికారం అందుతుంది.
299. అజ్ఞానం అహంకారానికి దారి తీస్తుంది. అహంకారం తీవ్ర అజ్ఞానానికి దారి తీస్తుంది.
300. పరిస్థితులకు సరిపడే స్వభావాన్ని అలవరచుకోగల వ్యక్తి ఎంతో అదృష్టవంతుడు.
301. ఇతరులలోని మంచిని చూడటం వల్ల మన సద్గుణాలు వికాసం పొందుతాయి.
302. ఒక లక్ష్యంతో కృషి చేసిన వ్యక్తి నేడు కాక పోయినా, రేపైనా విజయం సాధిస్తాడు.

303. మంచి మాటలు విని ప్రయోజనం లేదు. వాటిని నిజ జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామనేదే ముఖ్యం.

304. గొప్ప గుణాలుంటే సరిపోదు, వాటిని వినియోగించుకోగలగాలి.

305. మనిషికి మంచి స్వయంశిక్షణ ఉంటే ఇతరులు అమర్యాదగా ప్రవర్తించినా పట్టించుకోడు.

306. సాహసించేవాడి వెనుకే అదృష్టం నడుస్తూ ఉంటుంది.

307. మనలో ఉన్న చెడు ఆలోచనలను తొలగించితే మంచి ఆలోచనలు మొదలవుతాయి.

308. పనిచేసే తత్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

309. ప్రతి మనిషిలోనూ మంచి చెడులు వుంటాయి. వారిలో చెడును మాత్రమే చూస్తే ముందుకు సాగలేము.

310. తెలివిగలవాడు పగలు, రాత్రి కూడా తెలివిగానే ఉంటాడు.

311. ఒక మంచి పుస్తకం మన దృక్పథాన్ని ఖచ్చితంగా ప్రభావితం చేస్తుంది.

312. ఎంత అరగదీసినా గంధపు చెక్క పరిమళాన్ని కోల్పోదు. ఎన్ని కష్టనష్టాలెదురైనా ధీరుడు ఆత్మవిశ్వాసం కోల్పోడు.

313. జనులు నిన్ను ఏమైనా అననివ్వు. నీ దృఢ నిశ్చయాన్నే అంటిపెట్టుకో, అలాగైతే కావలసినదంతా తప్పకుండా లభిస్తుంది. యావత్ప్రపంచం నీకు జేజేలు పలుకుతుంది.

314. వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి.

315. దుఃఖం అనేది శిక్ష కాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే.

316. స్వర్గాన్ని నరకంగా చేసేది, నరకాన్ని స్వర్గంగా చేసేది మన మనస్సే.

317. నీవు గెలవకపోతే కనీసం గెలిచినవాడి ప్రతిభను గుర్తించు.

318. ఒక గొప్పవాని గొప్పతనం. అతడు తనకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

319. ఏదో జరగాలని ఎదురుచూస్తూ కూర్చుంటే ఓటమి తథ్యం. ఏదిచేయాలో నిర్ణయించుకుని ముందుకు సాగితే గెలుపు సాధ్యం.

320. దుష్టులు తమ తప్పులను దాస్తారు. మంచివారు తప్పులను తమలో నుండి తొలగించుకుంటారు.

321. నిన్ను చూసి నవ్వే ప్రపంచాన్ని చూసి నవ్వగలగడమే నీ తొలి విజయం.

322. ఏ మంచిని, ఏ నమ్మకాన్ని నీవు ఎదుటివారి నుండి ఆశిస్తున్నావో, అవి ముందుగా నీ నుండే ప్రారంభం కావాలి.

323. ఎవరు ఎంత ప్రలోభ పెట్టినా మన సంకల్పాన్ని వదలకూడదు.

324. తగిన క్రమశిక్షణతోను, పట్టుదలతోను పనిచేస్తే తగిన ఫలితాన్ని సాధిస్తాం.

325. ఏవేవో అనవసరపు ఆలోచనలు చేయడం కంటే, నీ గురించి నీవు ఆలోచించుకోవడం మేలు.

326. దృఢమైన సంకల్పం, స్థిరమైన కృషి వుంటే విజయం తప్పక లభిస్తుంది.

327. అందం నడవడికలో వుంటుంది కానీ, ఆడంబరాలలో కాదు.

328. ఉన్నత మనస్కుడు ఒకరిని అవమానించడు. అవమానాన్ని సహించడు.

329. మానసికంగా ప్రశాంతంగా జీవించాలనుకునేవాడు తప్పనిసరిగా ఏ రోజుకారోజు పైనే తన దృష్టిని కేంద్రీకరించాలి.
330. జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.
331. ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే కలిగే జ్ఞానం జీవితం మొత్తం మీద గడించిన అనుభవ పాఠంతో సమానం.
332. వ్యక్తిత్వంపై ఆధారపడిన వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటాడు. ఇతరులపై ఆధారపడిన వ్యక్తి ఎప్పుడు ఖేదానికి గురి అవుతూనే ఉంటాడు.
333. కాలాన్ని ఏ మాత్రం వృథా చేయకుండా, ఎప్పుడూ ఏదో ఉపయోగపడే పని చేస్తూ వుండాలి.
334. తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.
335. చెప్పిన వేళకు రానివాడు, కాలం విలువ తెలియనివాడు. అతడు నిజాయితీ పరుడంటే నమ్మవద్దు.
336. చేయకుండా చేసామనేవాడు అధముడు. కొద్దిగా చేసి కొండంత చేసానని చెప్పేవాడు గర్విష్టి. ఎంతో చేసి కొంచెమే చేసానని చెప్పేవాడు సజ్జనుడు.
337. ఫలితంపై కంటే చేస్తున్న పనిపై దృష్టి పెడితేనే విజయం సాధించవచ్చు. చేస్తున్న పనిలో ఆనందం పొందగలిగితే విజయానందం దానంతట అదే వరిస్తుంది.
338. మనుషుల నిజాయితీని వారి ప్రవృత్తిని బట్టి నిర్ణయిస్తారు గాని వారి వృత్తుల ఆధారంగా కాదు.
339. మన జీవితానికి ఒక ఉద్దేశం, ఒక లక్ష్యం ఉంటేనేగాని అది జీవితం అనిపించుకోదు.
340. సుదూరంలో అస్పష్టంగా కన్పించేదానికన్నా, మిన్నగా సమీపంలో స్పష్టంగా కనిపించేది మన లక్ష్యం కావాలి.
341. మనిషి విజయం, ఆర్జించిన డబ్బుబట్టి కాక సాధించిన మనశ్శాంతినిబట్టి ఉంటుంది.
342. స్వేచ్ఛగా జీవించే వ్యక్తి తన చుట్టూ గొప్ప వ్యక్తులను సృష్టించుకుంటాడు.
343. సత్యవంతంగా జీవించే వ్యక్తికి సాధన చేయవలసిన పనిలేదు.
344. తెలివైన వ్యసనపరుని కన్నా ఏ వ్యసనమూ లేని అమాయకుడు మిన్న.
345. బలమైన దృక్పథంతో జీవించేవ్యక్తి ఇతరులకు మార్గదర్శకమవుతాడు.
346. సమాజానికి హాని కలిగించే పనులు చేయడంకన్నా ఏమీ చేయకుండా ఉండటం ఉత్తమం.
347. ఏమీ చేయకుండా ఉండటం కన్నా సమాజానికి మేలు చేసే పనిని చేయడం ఉత్తమం.
348. అవినీతిపరుడైన బంధువుకన్న, నిజాయితీ పరుడైన శత్రువు మిన్న.
349. కోరికలను తీర్చుకుంటే లభించేది తృప్తి. కోరికలను జయిస్తే లభించేది ఆనందం. తృప్తి తాత్కాలికం, ఆనందం శాశ్వతం.

350. మంచి పుస్తకాలు త్వరపడి చదవకపోతే ముందు ముందు వాటిని చదివే అవకాశమే ఉండక పోవచ్చు.
351. సాటి మనిషిని మానసికంగా గాని, శారీరకంగా గాని గాయపరచకండి.
352. వ్యక్తిగతంగా ఒక మనిషి గురించి తెలుసుకోవడం కన్నా మొత్తం మానవజాతి గురించి తెలుసుకోవడం సులభం.
353. ఇతరులు మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. స్వయంకృషితో సంపాదించుకున్నదే శాశ్వతమైనది.
354. ఆదర్శమైన మనిషి ఇతరులకి మంచి చెయ్యటంలోనే ఆనందం పొందుతాడు.
355. జీవితం బరువు బాధ్యతలను ఆనందంతో వహించడం నేర్చుకోవాలి. ఇబ్బందులు ఎదురైనపుడు ధైర్యంగా పోరాడి విజయం సాధించాలి.
356. ఉత్తమ వ్యక్తి ఎప్పుడూ ఇతరులలోని మంచి లక్షణాల గురించే పట్టించుకుంటాడు. చెడువాటిని విమర్శించడు.
357. పుస్తక పఠనం మానసిక సంస్కారాన్ని కలిగిస్తుంది.
358. జీవితం అశాశ్వతం అనేది జీవన సత్యం. ప్రతిరోజూ ఎవరో ఒకరు మరణించడాన్ని ప్రజలు చూస్తూనే ఉంటారు. అయినా, తాము శాశ్వతమన్నట్లుగా వారు జీవిస్తుంటారు.
359. జీవన బాటలో ఎటువంటి ఆకర్షణలకు లొంగకుండా, వ్యక్తిత్వం కోల్పోకుండా జీవించాలి.
360. మనలను లక్ష్యపెట్టనిచోట, గౌరవించని చోట మన అభిప్రాయాలను వ్యక్తం చేయకూడదు.
361. ఇతరులు నీ గురించి ఏమనుకుంటున్నా నువ్వు మాత్రం వారి మంచినే కోరు.
362. ఎవరివద్ద ఆత్మ విశ్వాసం ఉంటుందో... అదే వారికి అద్భుతమైన ప్రేరణ ఇస్తుంది.
363. దేశం నాకేమిచ్చిందని ఆలోచించకు. దేశానికి నేనేమివ్వగలను అని ఆలోచించు.
364. ఉత్తములు ఏది న్యాయమో పరిగణిస్తారు. అల్పులు ఏది లాభమో ఆలోచిస్తారు.
365. ఎందుకోగానీ ఈ ప్రపంచంలో ఉపదేశాలంటే ఎవ్వరూ ఇష్టపడరు. నిజానికి వాటి అవసరం ఎక్కువగా వున్నవారు వాటిని తక్కువగా ఇష్టపడుతుంటారు.
366. మంచి పనులు చేసేవారు ఎంత గొప్పవారైనా, వారి గురించి పూర్తిగా తెలిసే దాకా ప్రజలు వారు చెప్పేది ఒక్క ముక్కయినా వినరు.
367. అన్నదానం, వస్త్రదానం, ప్రాణదానం కన్నా జ్ఞానదానం చాలా ఉన్నతమైనది.
368. మనిషి దీపమైనా కావాలి. అద్దమైనా కావాలి. ఒకటి వెలుగునిస్తుంది. మరొకటి దాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతివారూ దీపం కాలేకపోవచ్చు. కాని అద్దం కాగలరు. తనకు తెలిసిన జ్ఞానాన్ని మరొకరికి పంచడమే జీవితం.
369. చుట్టూరా ఆవరించుకొని వున్న చీకటిని తిట్టుకుంటూ వూరికే కూర్చోవడం కంటే, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది.

"అక్షర రూపము దాల్చిన ఒకేఒక్క సిరాచుక్క - లక్ష మెదళ్లకు కదలిక" - **కాళోజి**

# నా మాట

**" My whole ambition in life is to set in motion a machinery which will bring noble ideas to the door of everybody... "  - *Swami Vivekananda***

ఈ ఉదాత్త ఆశయమే స్ఫూర్తి.

మాటలు....అవును, మాటలే, మంత్రాలవుతాయి. మహత్తర ప్రభావాన్ని కలిగిస్తాయి. మహోన్నతుల్ని చేస్తాయి. మనిషి మనీషి అవుతాడు. దివ్యత్వాన్ని మేల్కొలుపుకుంటాడు. తనలో మేల్కొన్న ఆ దివ్యత్వ కాంతులను ఇతరుల హృదయాలలో ప్రసరింప చేయటానికి పూనుకుంటాడు. మాటల సామర్థ్యం అది. జీవిత సాఫల్యం అది. పెంచుకోవలసిన సామర్థ్యం అది. ఆలోచనల పరమార్థం అది. ఆచరించాల్సిన అవసరమది. కృషి యొక్క ఆంతర్యమది. అంతరంగంలోనికి ఆహ్వానించుకుని తన జీవితంపై ప్రభావాన్ని కలిగించే సత్తా అది. ఆ వెలుగు వెన్నెలలు అందరికీ అందించాలనే ధ్యాస, మంచిని పెంచాలనే ప్రతిఫలాపేక్ష రహిత ధోరణులు ఇవీ కావలసినవి. మాటలు దివ్యమైన విత్తనాలు. మదిలో నాటుకుని జాగ్రత్తగా మొలకెత్తించవలసిన బాధ్యత అందరిదీ.

ముత్యపు చిప్పలో పడిన స్వాతిచినుకు మేలి ముత్యమవుతుందంటారు. చినుకు ప్రభావాన్ని గుర్తిస్తూనే ఆ ముత్యపు చిప్ప నిర్వహించిన బాధ్యతను కూడా గుర్తించి గౌరవించాలి. ఎందరో మహానుభావులు తరతరాలుగా తాము ఆవిష్కరించుకున్న సత్యాలను,  జన కళ్యాణం కోసం, సమాజ శ్రేయస్సు కోసం ప్రేమతో వెదజల్లారు. ఆ ఆలోచనల మంచి ముత్యాలను స్వీకరించి,  రవ్వంత తక్కువ స్వార్థంతో ఆచరించటానికి పూనుకున్న సహృదయుల కృషి ప్రశంసనీయం.

ఆ పెద్దలు మనకై పరితపించిన దానికి మనం ఏమి ఇచ్చి ఋణం తీర్చుకోగలం. మనసారా ఆచరించి చూపటం తప్ప. మన జీవితం లోనికి ఆనందాన్ని నింపిన ఆ ప్రేమామృత బిందువులను - ముత్యాలుగా మార్చుకోండని మరింకింత మందికి అందించటానికి ప్రయత్నించడం తప్ప!

ఈ మంచి ముత్యాలు నా సేకరణ. ఎందరెందరో చెప్పిన మాటలు ఉన్నాయి. బాగా ప్రచారంలో ఉన్నవి ఉన్నాయి. నాకు నచ్చినవి నేను ఎన్నుకున్నాను. ఈ ఆలోచనను తొలుత ప్రవచించిన మహితాత్ములకు, ప్రచురించి ప్రచారం కలిగించిన అనేక పత్రికాధిపతులకు, వేల వందనాలు.

❉❉❉

ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోతే, కనీస అవసరాల సుడిగుండంలోపడి కొనసాగిపోవలసివస్తే, మనిషి మరే పని చేయలేడు. "విజయానికి అయిదు మెట్లు" పుస్తకం ద్వారా నేను ఆర్థికంగా నిలబడే ప్రేరణను ఇచ్చినందుకు శ్రీ యండమూరి **వీరేంద్రనాథ్ గారికి,** (www.yandamoori.com)

"నీ జీవితం నీవు ఎలాగూ జీవిస్తావు. ఎలాగోలా జీవించటంకన్నా పదిమందికి ఉపయోగపడే మంచి మనిషిగా జీవించటమే మేలైన జీవితం." అని దారి చూపిన **శ్రీ రఘు గురూజీ గారికి,** (ధ్యానమండలి స్థాపకులైన పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ గారి ప్రప్రథమ శిష్యులు) (www.dhyanamandali.org)

నా ఆలోచనలకు నా ఆచరణకు ప్రేరణ కలిగిస్తున్న **ఆచార్య వంగపల్లి విశ్వనాథం గారికి,** (www.yuvabharathi**poolabata**.org)

1... 2... 3... అంటూ నన్ను మూడు అడుగులు ముందుకు వేయించిన పై ముగ్గురు గురువులకు ఈ "369 మంచి ముత్యాలు" (స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు) సవినయంగా **అంకితం.**

❉❉❉

తెల్లని చక్కటి 200 పేజీల స్పైరల్ బౌండ్ పుస్తకం నాకు బహూకరించిన శ్రీమతి డా॥ జి.యల్.కె. దుర్గ గారు - "సద్వినియోగం చేయండి" అన్నారు. మంచి మాటల సేకరణకు మించిన సద్వినియోగం ఉంటుందా? ఈ సేకరణకు స్ఫూర్తినిచ్చిన శ్రీమతి దుర్గగారికి మనసారా కృతజ్ఞతలు.

పెరిగే ధరలు ముళ్ళల్లా గుచ్చుకునే ఈ రోజుల్లో మీ పూలబాటలో ముళ్ళను ఏరివేస్తానని, వీలున్నంత తక్కువ లాభంతో, అందంగా అచ్చువేసి ఇస్తున్న వాగ్దేవి ప్రింటర్స్ శ్రీ పి. వాసుదేవరావు గారికి, శ్రీ పి. శ్రీధర్‌రావు గారికి నా మనస్సుమాంజలులు.

మంచిని పెంచాలనే ఈ ప్రయత్నానికి మీరు సహృదయంతో స్పందిస్తారని ఆశిస్తూ,

మహాశివరాత్రి, విన్నవిస్తూ...

6 మార్చి, 2008 **వేగేశ్న గోవిందరాజు**

ఈ పుస్తకాన్ని ఇలా చదవండని నేను చెప్పడం బాగుండదు. అయినా – రోజుకి ఒక్క ఆలోచన అయినా చదవండి. ఆకలింపు చేసుకోండి. అంతరంగంలోకి ఆహ్వానించుకోండి. స్వంతం చేసుకున్న ఆ ఆలోచనలను వీలైతే మీ స్వంత మాటలలో వ్రాసిపెట్టుకోండి. ఆ స్ఫూర్తి ఆచరణకు ఉపయోగపడే కార్యక్రమాలను ఎన్నుకోండి. ఆలోచిస్తున్నప్పుడు కార్యశూరులవలె ఆలోచించండి. కార్యక్షేత్రంలో ఉద్యమిస్తున్నప్పుడు ఆలోచనాపరులవలె వ్యవహరించండి.

మంచి ఆలోచన సేకరణను నిరంతరం కొనసాగించండి.

## ప్రచురణకర్తల నుండి నివేదన, విన్నపాలు

స్వామి వివేకానంద ఆలోచనలు మాకు స్ఫూర్తినిచ్చాయి. స్ఫూర్తినిచ్చే భావాలను, మంచి ఆలోచనలను, వీలున్నంత ఎక్కువ మందికి వీలైనంత తక్కువ ధరకు అందేలా చేయడం మంచి పని అనే మా అభిప్రాయానికి కార్యరూపం ఈ పుస్తక ప్రచురణ కార్యక్రమం. "చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ వూరికే కూర్చోవడంకంటె, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది" అనే స్ఫూర్తితో కృషిచేసిన యువభారతి మాకు ఆదర్శం. అందుకే, ఈ చిన్నపుస్తకాల ప్రచురణ, లాభాపేక్ష లేకుండా, వీలున్నంత తక్కువ వెలకు అందించే ప్రయత్నం.

ఈ అయిదు పుస్తకాలలో దేనినైనా విద్యాసంస్థలుగాని, వ్యాపారసంస్థలుగాని, పెద్దసంఖ్యలో అందచేయడానికి ముందుకురండని విన్నవిస్తున్నాము. ఇంత తక్కువ ధరలో, మీకు సంబంధించిన ప్రకటనతోసహా – మంచి ఆలోచనలను ఇంటి ముంగిటికి తీసుకుని వెళ్ళగలిగే సదవకాశాన్ని అందుకోండని – మా విన్నపాలు.

యువతకు స్ఫూర్తినిచ్చే ఆలోచనలు, కార్యోన్ముఖుల్ని చేసే సూచనలు, ఆత్మీయ సలహాలు... వీలున్నంత ఎక్కువ మందికి అందించాలన్న మా సంకల్పానికి మీ ఆశీర్వాదాలు కావాలి. మీ సహాయ సహకారాలను మనస్ఫూర్తిగా అందించండి. ఈ ప్రచురణలు, మీకు నచ్చుతాయని ఆశిస్తున్నాము. మీకు నచ్చితే, కనీసం మరో ఇద్దరు స్నేహితులకు ఈ పుస్తకాలను పరిచయం చేయండి. మా కృషి గురించి, మీ అభిప్రాయాలను, సూచనలను, మాకు పోస్టుకార్డు ద్వారా గాని, ఫోనుద్వారాగాని తెలుపండి. మీ పలకరింపే మాకు ప్రోత్సాహం. మీ సహకారం వల్ల ఏ ఒక్కరి జీవితంలోనైనా, ఏ రవ్వంతైనా మార్పు కలిగితే, ఆ చైతన్యస్ఫూర్తి మరింకొకరిలోనైనా జ్వాలను రగిలించగలిగితే, అంతకన్న కావలసినదేముంటుంది చెప్పండి!?

**ప్రచురణల ప్రతులకు, ఇతర వివరాలకు : శ్రీమతి వి. శ్రీదేవి, పూలబాట ప్రచురణలు**

ఫ్లాట్ నెం. 405/బి, రాధాకృష్ణ ఎస్టేట్స్, బాంక్ ఆఫ్ మహారాష్ట్ర బిల్డింగ్స్,
కె.పి.హెచ్.బి. కాలనీ, హైదరాబాదు – 500 072.
ఫోను : 040–2305 5349 సెల్ : 99891 85023, 99638 96823

మనియార్డర్లు, డి.డి.లు "వి. శ్రీదేవి" పేరిట పంపండి. పోస్టేజి ఉచితము.

**మీరు చదువదగ్గ మా ప్రచురణలు :**

**1 వ ప్రచురణ : "మీ మార్గం – మీ గమ్యం"** మీ జీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు స్ఫూర్తినిచ్చే సలహాలు, ఆత్మీయ సూచనలు. HUMAN VALUE ORIENTED PERSONALITY DEVELOPMENT - Presented by Prof. Vangapally Viswanadham and Vegesna Govinda Raju (20 Pages Rs.4/-)

**2 వ ప్రచురణ : PERSONALITY DEVELOPMENT**- Presented by Prof. Vangapally Viswanadham **(20 P. Rs.4/-)**

**3 వ ప్రచురణ : " YOU AND YOUR LIFE... Your Way ... Your Destination "** Human Value oriented Personality Development - English adaptation of popular Telugu Book **" Mee Margam - Mee Gamyam"**-Presented by Prof. V.Viswanadham and V. Govinda Raju (**28 Pages Rs.6/-**)

**4 వ ప్రచురణ : "వ్యక్తిత్వ వికాసం"** – కార్యాచరణను ప్రోత్సహించే ఆలోచనలు, సూచనలు–ఆచార్య వి. విశ్వనాథం, డా॥ జి.ఎల్.కె. దుర్గల సమర్పణ **(36 పేజీలు రూ.8/-).**

**5 వ ప్రచురణ : "369 మంచి ముత్యాలు" (స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు) – సమర్పణ : వేగేశ్న గోవిందరాజు (20 పేజీలు రూ.5/-)**

**6 వ ప్రచురణ : "మీ జీవితంలో ఉందిలే మంచికాలం ముందు ముందునా..." సంకలనం : వేగేశ్న గోవిందరాజు (20 పేజీలు రూ.5/-)**

**7 వ ప్రచురణ : "369 మంచి మాణిక్యాలు" (స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు) – సమర్పణ : వేగేశ్న గోవిందరాజు (20 పేజీలు రూ.5/-)**

## "పూలబాట"లో మరో ముందడుగు...

"పూలబాట సర్క్యులేషన్ లైబ్రరీ" ద్వారా కొంత మందిచేతనైనా మంచి పుస్తకాలను చదివించాలనే ఆశయంతో 15.8.2007న ప్రారంభించి ఇప్పటికి **100** మంది సభ్యులతో కృషి కొనసాగిస్తూ వుంది. సహృదయంతో విరాళాలు ఇచ్చిన వారికి, జీవిత చందాదారులందరికీ

**మా "పూలబాట సర్క్యులేషన్ లైబ్రరీ" హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి.**

సర్వశ్రీ/శ్రీమతి 1. వి. మధుసూదన్, **2. అత్తలూరి విజయలక్ష్మి,** 3. యమ్. సుబ్బారావు, 4. వి. గోవిందరాజు, 5. వి. శ్రీదేవి, 6. వి.వి. దివ్యశ్రీ, 7. వి. వెంకటరాజు, 8. డి. శారద,9. జె. శ్రీనివాస్, 10. జి. సత్యనారాయణరాజు, 11. ఐ. ప్రభాకర రావు, 12. సిహెచ్. ఉదయశంకర్, 13. కె. సూర్యకుమార్, 14. సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి, 15. వై. శివరామకృష్ణ, 16. డి. మీరంశెట్టి, 17. మువ్వా శ్రీనివాస్, 18. ప్రొ॥ వి. విశ్వనాథం, 19. డి. రామకృష్ణం రాజు, 20. కె.ఆర్.కె. సురేష్‌బాబు, **21. మిడతల విశ్వనాథ్,** 22. టి. రామమూర్తి, 23. వి. గోపాలకృష్ణంరాజు, 24. జి. రాంబాబు, 25. ఏ.వి.యస్. శివరామరాజు, 26. డి. సత్యనారాయణరాజు, 27. వి. రాధాకృష్ణంరాజు, 28. యమ్. రామరాజు, 29. పి. రామమూర్తిరాజు, **30. డి.జి.కె. రాజు,** 31. పి. అంజమ్మ, 32. డా. యమ్.యస్. రాజు, 33. బి. గోపాలకృష్ణారావు, 34. బి.వి.యస్. ప్రసాద్, 35. డా॥ యన్.యల్. రెడ్డి, 36. యన్. లక్ష్మారెడ్డి, 37. వై. శ్రీరాములు గుప్త, 38. టి. పవన్ కుమార్, **39. జి.వి.వి.యల్.వి. ప్రసాదరాజు,** 40. యస్. హైమావతి, 41. కె. పుల్లారెడ్డి, 42. యస్.యల్. అన్నపూర్ణ, 43. పి. వరప్రసాదరాజు, 44. యమ్. సీతారామరాజు, 45. జె. కోటిలింగేశ్వరరావు, 46. టి. రామాగౌడ్, 47. ఎ. సత్యనారాయణ, 48. వి. రామదుర్గరాజు, 49. వి. విజయభాస్కర్, 50. కె. పుల్లారావు, 51. కె. సుబ్రహ్మణ్య ప్రసాద్. 52. ఎ. జగన్ మోహన్ రావు, 53. ఎ. రామమోహనచారి, 54. కె. సుధాకర్, 55. వై. నీలవేణి, 56. డా॥ వి. నాగేష్, 57. జి. నాగభూషణ రావు, 58. పి.ఆర్. నాగేశ్వరరావు, 59. బి. హెప్సినాథ్, 60. టి. జయరాజు, 61. డి. శ్రీనివాస్, 62. పి.వి. నరసింగరావు, 63. జి. ఉమామహేశ్వరి, 64. కె. ప్రతిమ, 65. యమ్. అనంతం, 66. జి. గోపాలరావు, 67. యమ్. అంజలిదేవి, 68. డా॥ జి.యల్.కె. దుర్గ, 69. డి.వి. సూర్య నారాయణరాజు, 70. బి.టి.వి.యన్. రాజకుమారి. 71. తలకంటి శేఖర్ రెడ్డి, 72. కర్నాటి వాసు, **73. వేగేశ్న రంగరాజు,** 74. వి. సుబ్బరాజు, 75. వి. వెంకట్రాజు, 76. వి. సీతమ్మ, 77. వి. రామరాజు, 78. కె. ప్రసాద్, 79. పి. బాపూజి రాజు,80. ఎ. సుబ్బారావు, 81. యన్. లక్ష్మీకాంత్, 82. పి. మూర్తి నాయుడు, 83. బి. అరుణా వెంకటరెడ్డి, 84. బి. రాజ గోపాలరావు, 85. యస్. సత్యనారాయణ, 86. ఆర్. శశికుమార్ రెడ్డి, 87. బి.వి. శ్రీనివాసరెడ్డి, 88. యన్. సంపత్‌రెడ్డి, 89. టి. ఆనంద్‌కుమార్, 90. డి.వి.వి. లక్ష్మీపతిరాజు, 91. టి.బి.యల్. శ్రీనివాస్, 92. వి. పుల్లంరాజు, 93. యమ్. రవీందర్, 94. ఆర్. నాగార్జున రావు, 95. పి. జగన్నాథరాజు, 96. డి. కృష్ణారెడ్డి, 97. యమ్. సౌజన్య, **98. రావి విజయ్,** 99. కె. నరసింహం, **100. యండమూరి వీరేంద్రనాథ్.**


**SUCCESS ATTAINMENT INSPIRATION**

(Personality Development Course)

You can avail the opportunity of attending the **FREE** Lectures, on Personality Development by Professional Speakers on the & FOURTH SUNDAY of every month, between 2-00 and 5-00 p.m.

**SRI SHIRIDI SAI BABA SANSTHAN**

at Meditation Hall, First Floor, Temple Premises, Shivam Road, Lane Beside A.T.I., Bagh Amberpet, Hyderabad Ph Nos. 040-27424824/040-65696983

**ALL ARE INVITED**

**యువభారతి**

**నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ** సంయుక్త ఆధ్వర్యంలో

**ప్రతినెలా, మొదటి ఆదివారం,**

**మధ్యాహ్నం 2-00 గంటల నుండి 5-00 గంటల వరకు,** చిక్కడపల్లి, అశోక్‌నగర్‌లో వున్న నగరకేంద్ర గ్రంథాలయంలో, యువభారతి సమావేశకర్త ఆచార్య వంగపల్లి విశ్వనాథం తెలుగులో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస ఉపన్యాసాలకు **అందరూ ఆహ్వానితులే**, **ప్రవేశం : ఉచితం.**

**ఆచార్య వంగపల్లి విశ్వనాథం గారి ఉపన్యాసాలు మరియు స్లైడ్స్** : వేర్వేరు సందర్భాలలో, వివిధ సంస్థలలో, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అనేక అంశాలపై, తెలుగు / ఇంగ్లీష్‌లలో చేసిన ప్రసంగాలను ఉచితంగా, ఇంటర్ నెట్‌లో వినడానికి, "Power Point Presentation" లను చూడటానికి

Please visit : http ://www.**archive.org** లో search : Prof. V. Viswanadham;
www.**scribd.com** లో search : Viswam.vangapally 4581

మీ అభిప్రాయాలను తెలుపండి. మీ మిత్రులకు ఈ ఉచిత సదుపాయం గురించి తెలియపరచండి.

**VAKDEVI**, ✆ +91-40-27673772


**వెల: రూ. 5/-**

5వ
ప్రచురణ

# 369
# మంచి ముత్యాలు

స్ఫూర్తినిచ్చే మంచి ఆలోచనలు

ఆలోచించండి - కార్య శూరులవలె
ఉద్యమించండి - ఆలోచనా పరులవలె

**సమర్పణ: వేగేశ్న గోవిందరాజు**

స్ఫూర్తి:

లక్షల ప్రతులు అందించాలనే
సత్సంకల్ప లక్ష్యంతో
సహృదయుల సహకారాన్ని ఆశిస్తున్నాం.
మీరూ ఆశీర్వదించండి.

గోరంత దీపం
కొండంత వెలుగు

**పూలబాట ప్రచురణలు**
హైదరాబాద్ - 500 072

మంచి పుస్తకం నీడన
మీ మనసెంతో చల్లన

రూ.5/- 20 పేజీలు
2010